ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 10 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 80
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మధ్యతరగతికి శాపంగా మారిన ఏఐ

ఏఐ వల్ల లాభాలు ఎన్నో కానీ ఉద్యోగాలకు మాత్రం ఏఐ ఎసరు పెడుతున్న సం గతి తెలిసిందే. ప్రపం చవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలలో ఇప్పటికే భారీగా ఉద్యోగాలు కోతకు గురయ్యాయి. టీసీఎస్, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ ఇలా పేరు మోసిన కంపెనీల్లో ఇటీవల భారీగా లే ఆఫ్స్ జరిగాయి. కొన్ని కంపెనీలలో ఒకేసారి 12వేల నుండి 15వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇక ఏఐతో మరింత ప్రమాదం పొంచి ఉందని గూగుల్ మాజీ ఉద్యోగి మో గౌదత్ వెల్లడించారు. ఓ పాడ్ కాస్ట్ లో ఆయన మాట్లా డుతూ... 2027 వరకు పరిస్థితులు చాలా మారిపోతాయన్నారు. ఏఐ గణనీయమైన మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతి పతనానికి ఏఐ దారి తీస్తుందని నమ్ముతున్నా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news





## ముక్కలుగా నరికి..
# 10 చోట్ల పడేశారు!

- కర్నాటకలో మహిళ దారుణ హత్య
- పచ్చబొట్టు ఆధారంగా మృతురాలి గుర్తింపు
- హంతకుడి కోసం పోలీసుల గాలింపు

# కోటి ఎకరాల్లో సాగు

- రాష్ట్రంలో 25% లోటు వర్షపాతం ఉన్నా 1.02 కోట్ల ఎకరాల్లో పంటలు
- ఈ సీజన్‌లో సాగు లక్ష్యాన్ని 1.32 కోట్ల ఎకరాలుగా అంచనా వేసిన వ్యవసాయ శాఖ
- అందుకు అనుగుణంగానే వివిధ పంటలను సాగు చేస్తున్న రైతాంగం
- ఇప్పటికే 45 లక్షల ఎకరాల్లో పత్తి, సుమారు 32 లక్షల ఎకరాల్లో వరి సాగు
- సుమారు 14 లక్షల ఎకరాల్లో సాగవుతున్న మొక్కజొన్న, కంది, సోయాబీన్
- నెలాఖరుకు మరో 30 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేసే అవకాశం



హైదరాబాద్

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఈ సీజన్‌లో కోటి ఎకరాలకుపైగా వివిధ పంటలు సాగవుతున్నాయి. ముమ్ముందు వరుణుడు కరుణిస్తాడన్న నమ్మకంతో వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగానే రైతాంగం వివిధ పంటలను సాగు చేస్తోంది. వానాకాలం సీజన్‌లో నీరు తక్కువ అవసరమైన పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, కంది పంటలను ఇప్పటికే భారీగా సాగు చేసిన రైతులు.. వరిని ఆచితూచి సాగు చేస్తున్నారు. - మిగతా 2లో



## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

దిల్లీ

ప్రధాని అధికారిక నివాసంలో రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు ప్రధాని మోదీకి శనివారం రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సంస్కృతాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి తమ ప్రభుత్వం గత దశాబ్దంలో ఎన్నో ప్రయత్నాలు చేసిందని శనివారం ప్రధాని మోదీ ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగా అన్నారు. "ప్రతి రంగంలోనూ సంస్కృత భాష ప్రతిబింబిస్తోంది. దీని ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ - మిగతా 2లో



## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

- మరోసారి రాహుల్‌ను కోరిన ఈసీ
- "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి.

# ఐకానిక్ అద్భుతం



- గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే ఎత్తయిన టవర్ నిర్మాణం
- ఓఆర్ఆర్‌పై 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్'
- బహుళ ప్రయోజనకారిగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు
- ఆధునిక ఆర్థిక కేంద్రంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి ప్రణాళికలు
- 2 నెలల్లో టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీని ప్రపంచస్థాయి ఆధునిక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నగరంలో మరో ఆర్థిక చక్రాన్ని సృష్టించేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనుంది. ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా నగరానికి 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' పేరిట ముఖద్వారం నిర్మించనుంది. తొలిదశలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ (గాంధీ సరోవర్) వరకు 9 కి.మీ. మేర అభివృద్ధి చేయనుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు - మిగతా 2లో



## క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు

- కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది
- ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తా
- ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుంది
- అనివార్య కారణాల వల్ల ఢిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారు
- "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

- బాధితురాలి తల్లిపైనా పోలీసు బలప్రయోగం
- ర్యాలీలను అడ్డుకునేందుకు కోల్‌కతాలో భారీ ఏర్పాట్లు
- సెక్రటేరియట్ వైపు వెళ్లకుండా ఆందోళనకారుల అడ్డగింత

## కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు



- విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?
- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు.?
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

## హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు

- ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం
- ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారు
- ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



# ముక్కలుగా నరికి.. 10 చోట్ల పడేశారు!

బెంగళూరు: 2022నాటి శ్రద్ధా వాకర్ దారుణ హత్యను తలపించే ఘటన ఒకటి కర్నాటకలో వెలుగు చూసింది. ఈ నెల 7వ తేదీన కొరటగెరె తాలుకాలోని ఓ గ్రామంలో వీధి కుక్క ఒకటి రక్తమోడుతున్న మనిషి చేతిని లాక్కెళుతుండగా చూసి షాక్‌కు గురయ్యారు. మరో చేయి అక్కడికి కిలోమీటర్ దూరంలో గ్రామస్తులకు కనిపించింది. గుర్తు తెలియని మహిళ తల, మొండెం తదితర భాగాలు పది వేర్వేరు ప్రాంతాల్లో పడి ఉండగా గుర్తించారు. సాధారణంగా చోటుచేసుకునే హత్య వంటిది కాదని తేల్చిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా మృతురాలిని గుర్తించారు. హంతకుడిని పట్టుకునే పనిలో ఉన్నారు.

**10 చోట్ల 10 భాగాలు..**

ఈ నెల 7వ తేదీ గురువారం ఉదయం చింపుగనహళ్లి గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో రోడ్డు పక్కన కుక్క ఒకటి మనిషి తెగిన చేతిని పొదల్లోకి లాక్కెళ్తుండగా స్థానికులు గమనించారు. ప్లాస్టిక్ కవర్‌లో చుట్టిన మరో చేయి ఆ సమీపంలోనే వారికి కనిపించింది. మరికొద్ది గంటల వ్యవధిలోనే వివిధ ప్రాంతాల్లో మరికొన్ని అవయవ భాగాలు కనిపించాయి. లింగపుర రోడ్డు వంతెన వద్ద పేగులు, ఇతర అంతర్గత భాగాలు బెండోన్ నర్సరీకి సమీపంలో, ఒక కాలు రక్తంతో తడిచిన బ్యాగు జోనిగరహళ్లి వద్ద పోలీసులకు దొరికాయి. సిద్ధారబెట్ట, నాగాలాల్ మధ్య రోడ్డుపై రెండు బ్యాగుల్లో మరికొన్ని శరీర భాగాలను గుర్తించారు. శుక్రవారం మధ్యాహ్నం సిద్ధారబెట్ట సమీపంలో హతురాలి తల లభ్యమైంది. శరీర భాగాలన్నీకొరటగెరె, కొలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని



మొత్తం 10 ప్రాంతాల్లో పడి ఉండగా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హతురాలి చేతులపై ఉన్న పచ్చబొట్లు, ముఖకవళికల ఆధారంగా ఆమెను తుమకూరు తాలుకా బెళ్లావికి చెందిన లక్ష్మీదేవమ్మ(42)అని గుర్తించారు.

ఆగస్ట్ 3వ తేదీన ఉర్దిగెరెలో ఉన్న కుమార్తెను చూసేందుకని వెళ్లిన లక్ష్మీదేవమ్మ కనిపించకుండా పోయిందంటూ ఆమె భర్త బెళ్లావి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం ఆమెను హత్య చేసి, ముక్కలుగా నరికారని, ఆమె ఆనవాళ్లు తెలియకుండా ఉండేందుకే హంతకులు పలు ప్రాంతాల్లో శరీర భాగాలను పడేశారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దారుణ హత్యకు పాల్పడిందెవరు? కారణాలేమిటో తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. 2022లో ఢిల్లీలో శ్రద్ధా వాకర్ అనే యువతిని ఆమె బాయ్‌ఫ్రెండ్ ముక్కలుగా నరికి అటవీ ప్రాంతంలో పడేసిన ఘటన తీవ్ర సంచలనం రేపడం తెల్సిందే.

# కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు

కరీంనగర్

అందుకే అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు. విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా,ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు.జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి. కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు, ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా? ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధందమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదుఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలికవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి.ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి.రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది.

ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా. అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?' అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తిన్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే..రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. మీ అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం. కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు.

# ఐకానిక్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

నుంచి ఔటర్ రింగు రోడ్డుపైకి వెళ్లే మార్గం వద్ద గేట్ వేను నిర్మించనుంది. కిస్మత్‌పుర నుంచి బాపూఘాట్ వరకు మూసీ నదీ తీరాన్ని అభివృద్ధి చేస్తారు. ఈ మార్గంలో కన్వెన్షన్ సెంటర్లు ఇతరత్రా ప్రాజెక్టులు నెలకొల్పుతారు. దీంతోపాటు గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 'ఐకానిక్ టవర్' నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు ప్రణాళికలను వెంటనే పూర్తి చేసి, రెండు నెలల్లో టెండర్లు పిలవాలని పురపాలక అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలతో చేపట్టనున్నట్లు సీఎంవో శనివారం ఓ ప్రకటనలో తెలిపింది.

ఓ వైపు ఎకోథీమ్ పార్కు.. మరోవైపు ఐకానిక్ టవర్.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌ను ప్రభుత్వం నిర్మించనుంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణకు ఆర్థికశక్తి ఇచ్చేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో వివిధ అంశాలు చేర్చుతోంది. ఓఆర్ఆర్‌కు ఒకవైపు ఎకోథీమ్ పార్కు అభివృద్ధి, మరోవైపు బాపూఘాట్ సమీపంలో భారీ ఐకానిక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది. వీటి డిజైన్లు సిద్ధం చేస్తోంది. గాంధీ సరోవర్ సమీపంలోని ఎకోథీమ్ పార్కు, ఐకానిక్ టవర్లకు చేరుకునేలా ప్రయాణాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సీఎం ఇప్పటికే అధికారులకు సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ప్రపంచస్థాయి జోన్‌గా అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్దేశించారు.

**కొత్తగా పైవంతెన...**

హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్తగా పైవంతెన నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. గాంధీ సరోవర్ చుట్టూ ఈ పైవంతెనతో కనెక్టివిటీ కల్పించనుంది. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా అక్కడికి చేరుకునేలా మరో ప్రణాళికనూ అధికారులు పరిశీలిస్తున్నారు. గాంధీ సరోవర్ వద్ద అక్కడి భూమి, ఇతర పరిస్థితులకు అనుగుణంగా ఐకానిక్ టవర్‌ని ఎంత ఎత్తుతో నిర్మించాలన్న విషయమై అంచనాకు రానున్నారు.

**భూగర్భ తాగునీటి సంపులు...**

తాగునీటితో పాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డిజైన్లపై సమాలోచనలు జరుగుతున్నాయి. వివిధ దేశాల్లోని నదీతీర అభివృద్ధి ప్రాజెక్టు నమూనాలను పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలు తీర్చేలా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాల్ని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో స్థలం వృథా లేకుండా పరీవాహక ప్రాంతానికి ఇరువైపులా భూగర్భంలో భారీ సామర్థ్యంతో కూడిన తాగునీటి స్టోరేజీ సంపులు నిర్మించాలని యోచిస్తోంది. అక్కడ తాగునీటిని నిల్వ చేసి, అవసరాల మేరకు సరఫరా చేయనుంది. గాంధీ సరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అక్కడ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటి



నిర్వహణపై పక్కాగా అధ్యయనం చేస్తోంది.

**రాత్రివేళా వ్యాపార కార్యకలాపాలు: సీఎం**

"హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయి. రాత్రి 7 నుంచి ఉదయం 7 గంటల వరకూ ఈ కార్యకలాపాలను విస్తరించేందుకు మూసీ పునరుజ్జీవ అభివృద్ధి ప్రాజెక్టు పనిచేస్తుంది. ఇది సుందరీకరణ కాదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మరో ఆర్థిక చక్రం. ఇందులో ఎలివేటెడ్ కారిడార్లు, ఐటీ కంపెనీలు, హోటళ్లు, పరిశ్రమలు, పర్యాటకం, డౌన్‌టౌన్ ఉంటాయి. మన దేశంలో పాత నగరాల్ని విడిచిపెట్టి కొత్త నగరాలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్‌లో పాతబస్తీయే అసలైన నగరం. దానికి పునరుజ్జీవం తీసుకొస్తాను. రానున్న 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని నదికి ఇరువైపులా ఆర్థిక వ్యవస్థను సిద్ధం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం."

## హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్



రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.

తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు



హైదరాబాద్

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. "కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

**'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'**

బీజేపీ–కాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీ–బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు. ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**అదే మా తపన**

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు.

**క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు**

డూ ఆర్ డై నినాదంతో గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ చరిత్రను తుడిచేయాలని భాజపా చూస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ సంస్థలతో ప్రతిపక్షాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది. ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తున్నారు. క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ కోసం పనిచేస్తోంది. భాజపా.. కులాలు, మతాల పేరిట భవిష్యత్తు లేకుండా చేస్తోంది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకుడు లేడు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# కోటి ఎకరాల్లో సాగు

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే నాట్లు పడాల్సిన పల్లెల్లో కొంత ఆలస్యమైంది. ఆరు జిల్లాల్లోని 170 మండలాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే నెలకొని ఉండటం గమనార్హం. అయితే ఆగస్టు మూడో వారం దాటితే వరిసాగుకు గడువు ముగుస్తుందనే కారణంతోపాటు సెప్టెంబర్ దాకా వర్షాలు కురిసి గోదావరి నిండుతుందన్న నమ్మకంతో రైతులు పొలాల బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 25 శాతం వరకు లోటు వర్షపాతం ఉన్నప్పటికీ వానాకాలం సీజన్ పంటల సాగు కోటి ఎకరాలు దాటింది. వ్యవసాయ శాఖ ఈ సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేయగా ఇప్పటికే 1.02 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అందులో వరి సాగు విస్తీర్ణం సుమారు 32 లక్షల ఎకరాలుగా ఉంది. ఈ నెలాఖరు వరకు మరో 30 లక్షల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



**కృష్ణా ప్రాజెక్టుల పరిధిలో ఆశాజనకం**

గోదావరి పరీవాహిక ప్రాంతంలో సాగునీరు లేక వరిసాగు అంతంత మాత్రంగా ఉండగా కృష్ణా ప్రాజెక్టుల పరిధిలో మాత్రం ఇప్పుడిప్పుడే రైతులు నాట్లు వేసేందుకు ఉపక్రమిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు కూడా దక్షిణ తెలంగాణ రైతులకు ఆశాజనకంగా మారాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే సగటున 40 శాతం వరిసాగు కాగా పత్తి 70%–%80 శాతం సాగైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే పత్తి 80 శాతానికిపైగా సాగవగా వరి 30%–%40 శాతం వరకు సాగులో ఉంది. రంగారెడ్డి పరిధిలోని మూడు జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసినప్పటికీ వరిసాగు విస్తీర్ణం అంతంత మాత్రంగానే ఉంది. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలతోపాటు దక్షిణ తెలంగాణలో వర్షాలు ఆశాజనకంగా ఉండటంతో కృష్ణా నది పరిధిలోని 30 జలాశయాల్లో 619 టీఎంసీల నీటికిగాను 577 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి.

ఆగస్టు మూడో వారం వరకు దక్షిణ తెలంగాణలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జల్లాలతోపాటు ఉత్తర తెలంగాణలోని వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కూడా వరిసాగు విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ చెబుతోంది.

**ఎస్సారెస్పీ నీటి విడుదలతో..**

ఉత్తర తెలంగాణ జిల్లాలకు గోదావరి జలాలే ప్రధాన నీటివనరు. మొత్తంగా గోదావరి పరిధిలో 419 టీఎంసీల సామర్థ్యంగల 57 జలాశయాలు ఉండగా వాటిలో ఇప్పుడున్న నీటి నిల్వలు కేవలం 146 టీఎంసీలే. అయితే నిజామాబాద్‌తోపాటు పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, హనుమకొండతోపాటు నిర్మల్, మంచిర్యాలకు నీరందించే ఎస్సారెస్పీ కుడి, ఎడమ కాల్వలకు ఇటీవల నీటిని విడుదల చేయడంతో ఆయా జిల్లాల పరిధిలో రైతులు కాల్వల కింద ఉన్న పొలాల్లో నాట్లు వేసుకుంటున్నారు. నిజామాబాద్, జిల్లాలో లోటు వర్షపాతం ఉన్నప్పటికీ సెప్టెంబర్‌లో వానలు కురిసి ప్రాజెక్టులు నిండుతాయనే ఆశతోపాటు ఎస్సారెస్పీ నీటి విడుదలతో సాధారణ సాగు విస్తీర్ణంలో 90 శాతానికిపైగా నాట్లు పూర్తయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్‌లలో ఇటీవల కురిసిన వర్షాలకు తోడు జలాశయాల నుంచి వచ్చిన నీటితో రైతులు సాగు పనుల్లో ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్‌లోని నాలుగు జిల్లాల్లోనూ 60%–%70 శాతం పంటలను సాగు చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంకన్నా సుమారు 60 శాతం తక్కువగా సాగు నమోదైంది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు 43 వేల ఎకరాల్లో పంటలు సాగు కావల్సి ఉండగా 4,500 ఎకరాలకే పరిమితమయ్యాయి. ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోనూ మూడో వంతు విస్తీర్ణంలో కూడా నాట్లు వేయలేదు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో వరిసాగు విస్తీర్ణం ఈసారి ఆశాజనకంగా ఉంది.

**పూర్తిస్థాయిలో పత్తి, మొక్కజొన్న**

రాష్ట్రంలో వర్షాకాల పంటల్లో కీలకమైన పత్తి, మొక్కజొన్న వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగా సాగయ్యాయి. ఈ సంవత్సరం పత్తి 48.93 లక్షల ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయ శాఖ లెక్కలు వేయగా ఇప్పటివరకు 45 లక్షల ఎకరాల్లో సాగైంది. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 5.55 లక్షల ఎకరాల్లో పత్తి సాగవ్వగా, ఆ తర్వాతి స్థానంలో 4.3 లక్షల ఎకరాలతో ఆదిలాబాద్ ఉంది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట, మంచిర్యాల, నిర్మల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో పత్తి సాగైంది. మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల సాధారణ సాగును దాటి 5.55 లక్షల ఎకరాల్లో సాగయింది. కంది 4.44 లక్షల ఎకరాల్లో సాగవగా సోయాబీన్‌ను 3.57 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేశారు.

# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర

ముంబై : స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొం ది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ–విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శీయ



ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి.""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది." స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందు బాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలా ది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరో గ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ–సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియు తంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

ఢిల్లీ

ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న వేళ.. ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని రాహుల్ గాంధీని కోరింది. "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలి" అని ఎన్నికల సంఘంలోని ఓ అధికారి పేర్కొన్నారు. గతేడాది జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు.. ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్‌ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరాయి. పార్లమెంటు సభ్యుడిగా రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ తెలిపారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ.. రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం గమనార్హం.

**నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి: భాజపా**

ఎన్నికల సంఘం(ఈసీ)పై నమ్మకం లేకుంటే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని భాజపా డిమాండ్ చేసింది. ఓట్ల చౌర్యంపై ఆయన చేసిన ఆరోపణలను ఈసీకి లిఖిత పూర్వకంగా ఇవ్వకపోవడంపై తీవ్రంగా దుయ్యబట్టింది.

**ఓట్ల దొంగతనంపై ఈసీ దర్యాప్తు చేపట్టాలి: పవార్**

ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేపట్టాలని ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సరైన ఆధారాలతోనే ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు.

## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

కోల్‌కతా

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ప్రభుత్వాస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురై ఏడాది నిండిన సందర్భంగా శనివారం నిరసనకారుల ర్యాలీలు రణరంగాన్ని తలపించాయి. కోల్‌కతాలోని రాష్ట్ర సెక్రటేరియట్ 'నబన్న'దిశగా వచ్చే ఆందోళన కారులను అడ్డుకునేందుకు పోలీసులు 10 అడుగుల ఎత్తయిన బారికేడ్లను, పలు అంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. వీటిని దాటేందుకు ఆందోళన కారులు ప్రయత్నించడంతో పోలీసులు లాఠీచార్జి చేపట్టారు. ముందుగా నిర్దేశించిన ప్రాంతం నుంచి కాకుండా రద్దీగా ఉండే పార్క్ స్ట్రీట్ మీదుగా ర్యాలీ సాగడం ఉద్రిక్తతకు కారణమైంది. పోలీసులు అడ్డుతగలడంతో బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీకి చెందిన పలువురు నేతలు, ఎమ్మెల్యేలు నెహ్రూ రోడ్ క్రాసింగ్‌లో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు చేపట్టిన లాఠీచార్జిలో సువేందు తదితరులు సహా 100 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు తనపై దాడి చేశారని ట్రెయినీ వైద్యురాలి తల్లి ఆరోపించారు. 'ర్యాలీలో పాల్గొన్న నన్ను పోలీసులు కొట్టారు. నా చేతి గాజులు పగిలిపోయాయి. మమల్ని ఎందుకు ఆపుతున్నారు? నా కుమార్తెకు న్యాయం కోసం సెక్రటేరియట్‌కు వెళ్లాలనుకున్నాం'అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. లాఠీచార్జీలో తమ పార్టీ ఎమ్మెల్యేలతోపాటు బాధిత ట్రెయినీ వైద్యురాలి తల్లిదండ్రులకు కూడా దెబ్బలు తగిలాయని సువేందు ఆరోపించారు. 'పోలీసులను కొట్టే సమయం దగ్గరపడింది. మా హై కమాండ్ నుంచి ఆదేశాలు వస్తే చాలు..అప్పుడిక పోలీసులు మమతా బెనర్జీ చాటున దాక్కోవాల్సిందే'అని బీజేపీ నేత, మాజీ క్రికెటర్ అశోక్ దిండా ఆగ్రహంతో అన్నారు. అయితే, నబన్న చుట్టుపక్కల ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి ఉన్నాయని పోలీసులు తెలిపారు. వేకువజామున 4 నుంచి రాత్రి 10 గంటల వరు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. హౌరా బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో ఆందోళనకారుల తరలివస్తారన్న సమాచారంతో ముందు జాగ్రత్తగా పోలీసులు పలు చోట్ల వాటర్ కెనన్లను సిద్ధంగా ఉంచారు. కీలకమైన మార్గాల్లో భారీ కంటెయినర్లను అడ్డుగా ఉంచారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. కాగా, ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో గతేడాది ఆగస్ట్‌లో చోటుచేసుకున్న దారుణం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఘటనలో సంజయ్ రాయ్ అనే పౌర వలంటీర్‌ను సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించింది.

## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

-మొదటిపేజీ తరువాయి

అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 83 ఏళ్లు నిండిన నేపథ్యంలో ఇందులో పాల్గొన్నవారికి ప్రధాని మోదీ నివాళు లర్పించారు. "బాపు స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ మేం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటాం. వారి పోరాటం దేశభక్తి జ్వాలను రగిలించింది. దేశాన్ని ఏకం చేసింది" అని మోదీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమకారులకు కాంగ్రెస్ కూడా నివాళులర్పించింది. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ అగ్ర నాయకులంతా జైళ్లలో ఉంటే ఆరెస్సెస్ మాత్రం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్




ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. కాగా, నిబంధనల ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాం తీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

# ఆదివాసీ హక్కుల హననం ఇంకెన్నాళ్లు?

కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధార పడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశంలో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆఫ్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ



ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు. కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షన నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఒ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది. రక్షిత మంచినీరు, వైద్యం వారికి అందని ద్రాక్షగానే మిగిలింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీలు తమ హక్కుల కోసం, ప్రత్యేక సంస్కృతీ సాంప్రదాయాల రక్షణకోసం, అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ మార్పుకోసం జరిగే ఉద్యమాల్లో ఆదివాసీల హక్కుల సాధన కూడా ఒక భాగం. ఆ ఉద్యమాల ద్వారానే ఆదివాసీల హక్కుల సాధన సాధ్యమవుతుంది.

# బీహార్‌లో ఈసీ ఘరానా మోసం

ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్–ఇ.సి) తాజాగా విడుదల చేసిన అడ్వర్టయిజ్‌మెంట్ల హడావుడి పచ్చి కపటత్వానికి పరాకాష్టగా వుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా తాను చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓట్ల పరిశీలన(సర్)లో అందరినీ కలుపుకుని పోతున్నట్టు చాటుకునేందుకే అది ఉద్దేశితమైంది. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలూ పాల్గొంటున్నాయని ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చెబుతున్నది. ఇప్పటి వరకూ దేశంలో తీసుకువచ్చిన ఎన్నికల సంస్కరణలన్నీ ఇ.సి, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే జరిగాయి. ఆఖరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) కూడా రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రాతిపదికతోనే రూపొందింది. ఎం.సి.సి కి ఎలాంటి రాజ్యాంగ ఆధారం లేకున్నా ఈ పద్ధతికి వున్న బలం, దృఢత్వం వల్ల దాని అమలుకు సవాళ్లు లేకుండా పోయాయి. బీహార్‌లో సర్ నేపథ్యంలో జాతీయ పార్టీలన్నీ ఇ.సి తో చర్చలు జరిపినా ఈ భారీ కసరత్తు చేపట్టబోతున్నట్టు కనీస సూచనగా కూడా చెప్పింది లేదు. కనుక ఇ.సి చెబుతున్నట్టు ఇది అందరి భాగస్వామ్యంతో నడుస్తున్నదనడం కన్నా సత్యదూరం మరేమీ వుండదు. ఏమైనా, ఈ విషయంలో మొదటి దశలో ఇ.సి ఒక బూటక లక్ష్యం వెల్లడించిన తీరులోనే తేలిపోయింది. ఇది అత్యంత ఆందోళన కలిగించేదని. ఇది ఏ విధంగానూ పున:పరిశీలన కానే కాదు. నిజానికిది మొత్తం తిరగదోడే తతంగం. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పిన తీరు మౌలికంగా వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొప్ప నమూనాగా తీర్చిదిద్దబడింది. మొదటి ఎన్నికల కమిషనర్ దీనికి రెండు ప్రాథమిక కొలబద్దలపై వాస్తవ రూపమిచ్చారు. మొదటిది–సర్వజనులకూ ఓటు హక్కు ఇవ్వడం. రెండవది–ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత ఎన్నికల సంఘానిది తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటర్లపై వుంచకపోవడం. రాజ్యాంగంలోని 326వ అధికరణం సార్వత్రిక ఓటు హక్కు కల్పించాలని స్పష్టంగా చేస్తున్న నిర్దేశం వల్లనే ఇది జరిగింది. పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏ సమయంలోనూ ఓటరుపై పెట్టింది లేదు. 326వ అధికరణాన్ని గనక లోతుగా పరిశీలిస్తే ఓటు హక్కు సార్వత్రిక కల్పనపై తప్ప పౌరసత్వంపై వక్కాణింపు ఇవ్వలేదు. ఓటర్ జాబితాల పరిశీలన నిరంతరం జరుగుతుంటుంది. ఆ విధంగా తాజా పర్చే ప్రక్రియకూ భరోసా వుంటుంది. ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం. జులై 27న ఇ.సి విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు 7.24 కోట్ల నమోదు (ఎన్యూమరేషన్) పత్రాలు




సేకరించబడ్డాయి. ఈ పేర్లు మాత్రమే రిజిస్టర్‌లో చోటు పొందుతాయి. కానీ 2025 జూన్ 24న సర్ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు వున్నాయి. మిగిలిన వారు చనిపోయారనీ (22 లక్షల మంది) తమ నివాసాన్ని శాశ్వతంగా మార్చుకోవడమో లేక ఆచూకీ తెలియకపోవడమో (36 లక్షలు) జరిగిందనీ, ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైనారనీ (7 లక్షలు) ఇ.సి చెబుతున్న మాట. తక్కిన వారు కారణమేదైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని (వీరి సంఖ్య చెప్పడం లేదు) అంటున్నది. సర్ ఉత్తర్వు ప్రకారం ఈ 65 లక్షల మందికి ఓటర్ల జాబితా డి.ఇ.ఆర్ లో చోటు వుండదు. నిజంగా ఇంత పెద్ద సంఖ్య చాలా ఆందోళన కలిగిస్తుంది. 2020 ఎన్నికలలో బీహార్ ఓటర్ల సంఖ్య 7.36 కోట్లయితే 2025లో అంతకన్నా తక్కువగా వుంటుందన్న మాట. గత రికార్డులను బట్టి చూస్తే ఇది అత్యంత అసాధారణ పరిణామం. అదే అనేక ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఎవరైనా సరే శాశ్వతంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లిపోయారని నిర్ధారించే ముందు ఒక్కొక్కరి విషయమై క్షుణ్ణంగా విచారణ జరపాల్సిన అవసరం వుండదా? కేవలం 30 రోజులలో 36 లక్షల మంది వ్యక్తులు శాశ్వతంగా వలస పోయారని విచారణ చేయడం ఎలా సాధ్యమవుతుంది? బీహార్‌కు చెందిన వలస కార్మికులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం వారిలో 90 శాతం మందికి ఈ ఫారాలు సమర్పించడం మాట అటుంచి అసలు సర్ గురించి తెలియనే తెలియదు. ఇక పెద్ద సంఖ్యలో చనిపోయినట్టుగా ప్రకటించిన వారి విషయానికి వస్తే 2025 సంపూర్ణ జాబితాలో ప్రస్తావనే లేకుండా దీన్ని ఎలా నిర్ధారిస్తారన్నది కూడా ప్రశ్న. ఒక్కసారి గనక అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మొత్తం డి.ఇ.ఆర్ ప్రచురించినట్టయితే ఇది మరింత స్పష్టమవుతుంది. తీవ్రమైన తేడాలున్నట్టు అర్థమవుతుంది. జాబితా ప్రామాణికత గురించి ఒక అంచనాకు రావడానికి వీలుగా ప్రముఖ సెఫాలజిస్టు యోగేంద్ర యాదవ్ ఓటరు జనాభా నిష్పత్తి (ఇ.ఆర్) అనేది రూపొందించారు. జులై నెల మొదట్లోనే బహుళ పార్టీల ప్రతినిధివర్గం కలుసుకున్నప్పుడు బీహార్ ఓటర్ల జాబితాలో 20 శాతం బూటకమని సి.ఇ.సి ప్రకటించారు. ఆ కారణంగా వాటిని తొలగించాలని సి.ఇ.సి చెప్పిన నేపథ్యంలో ఈ లెక్క అవసరమవుతుంది. అసలు మొత్తం ప్రక్రియ ముగియకుండానే ఇలాంటి నిర్ధారణ ప్రకటించడమంటే దాన్ని ముందే నిర్ణయించారనీ, ఇష్టానుసారం నిర్ణయించారని భావించాల్సి వుంటుంది. జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదిక (2019) లోనూ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు రాష్ట్రాల వారీగా సంవత్సరాలు, వయస్సుల వారీగా జనాభా లెక్కల ప్రాతిపదికన తయారు చేసిన అంచనాలు ఇందుకు అత్యుత్తమమైన ఆధారవనరుగా వుంటాయి. ఇటీవల అంటే జనవరి 2025లో కూడా భారత ప్రభుత్వం, ఇ.సి.ఐ లు ఈ అంకెలనే ఉపయోగించుకున్నాయి. డి.ఇ.ఆర్ లో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఆ వయస్సుల వారీ సంఖ్యతో భాగిస్తే ఇ.ఆర్ నిష్పత్తి వచ్చేస్తుంది. ఈ స్కోరు వంద శాతం వస్తే బాగా చక్కగా సరిపోయినట్టు భావించాలి. 2024లో చూస్తే ఈ అఖిల భారత స్కోరు 99 శాతం వుంది. తేడా ఒక్క శాతమే గనక ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి. 97 శాతం స్కోరుతో బీహార్ జాతీయ సగటు కంటే కొంత వెనకబడి వుంది. అంటే ఆ ఓటర్ల జాబితా పెంచడంగాక కొంచెం తగ్గించబడిందని భావించాలి. జూన్ 24న సర్ ప్రకటన వెలువడిన రోజున బీహార్‌లో ఇ.ఆర్ నిష్పత్తి 97 శాతం. అప్పటికి ఇ.సి చెప్పినట్టు సర్ ప్రకారం మరింత కుదించక ముందే అంత తక్కువగా వుందన్నమాట. గత అయిదు ఎన్నికలతో పోలిస్తే ఇది చాలా ఆకస్మికమైన తీవ్రమైన తగ్గుదల. అంతేగాక మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగా వుంది.

# శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్థరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా– ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం. రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్– రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్– పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం. తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలతో సంబంధమేమిటి? ఒక యుద్ధ పిపాసికి నోబెల్ శాంతి పొందాలన్న ఆశ, ఆరాటం ఎందుకు? అమెరికాపట్ల భారత్ జాగరూకత వహించాలి. భారత్‌పై కక్షతో అమెరికా అధ్యక్షుడు పాక్‌కు ఆయుధ ,ఆర్థిక సహాయం చేసే అవకాశముంది. ఆర్థికంగా పతనమై, ప్రజల తిరుగుబాటుతో ఛిన్నాభిన్నమవుతున్న పాక్‌కు అమెరికా వత్తాసు పలకడమేమిటి? భారత్ ఆర్థిక వ్యవస్థను మృత ఆర్థిక వ్యవస్థగా పేర్కొనడమే కాకుండా భారత్‌లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులకు ఉద్యోగాలివ్వరాదని ట్రంప్ బెదిరించడం హాస్యాస్పదం. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భారతీయుల స్థానం కీలకమైనది. ఈ విషయాన్ని విస్మరించడం ట్రంప్ హ్రస్వదృష్టికి నిదర్శనం. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా, భారత్ ఎప్పటి మాదిరిగానే రష్యాకు మిత్రదేశంగా మెలగాలి. అమెరికా దురహంకారానికి లొంగకుండా భారత్ అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలి.


# శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం

-పోతురాజుల వీరంగం... శివశక్తుల పూనకాలు... పులి రాజుల సందడి...

**చౌటుప్పల్.ఆగస్టు 09. ప్రభాత సూర్య:** చౌటుప్పల మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ నందు ప్రతిష్టించినటువంటి శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయ తొమ్మిదవ వార్షిక బోనాల మహోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. పోతురాజుల వీరంగం.. శివసత్తుల పూనకాలు... పులి రాజుల సందడి... అమ్మవారికి కుంకుమార్చనలు... బోనం సమర్పణలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మకుటాయమానంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై చౌటుప్పల పురవీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా బయలుదేరి చౌటుప్పల బొడ్రాయి చుట్టూ తిరిగి అమ్మవారికి భక్తిశ్రద్ధలతోటి మహిళలు బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. యువకులు పోతురాజు వేషధారణలతో, డాన్సులు, నృత్యాలతో తమ భక్తిని చాటుకున్నారు.అనంతరం లలిత సహస్రనామ పారాయణ కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. మన జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జోగిని సుధా స్వామి చే భవిష్యవాణిని



వినిపించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, కోశాధికారి పిల్లలమర్రి యాదగిరి, ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి అందగట్ల ఆనంద్, సున్కి రవికుమార్, కమిటీ సభ్యులు గోషిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కద వేరు శంకర్, రుద్ర యాదగిరి, మహిళా సభ్యులు కోడి వనిత నరసింహ, వనం జయశ్రీ ధనుంజయ, గడ్డం పద్మశ్రీ దేవి కుమార్, బడుగు పావని జయప్రకాష్, గౌరవ సలహాదారులు బడుగు శ్రీరాములు, గోశిక అంజయ్య, గోసిక రవి, మహిళా భక్తులు



పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయం లో యజ్ఞం

గాయిత్రి ధరణతో ఆధ్యాత్మిక వాతావరణం

09 గండిపేట్ 01



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లోని శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయంలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిపూర్వకంగా యజ్ఞం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. యజ్ఞం ప్రారంభానికి ముందు ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాలతో వాతావరణంఅలముకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అనేది సహోదర స్నేహ బంధాన్ని బలపరిచే పవిత్ర దినం. ఈ రోజున యజ్ఞం, గాయిత్రి ధరణ వంటి ఆధ్యాత్మిక సేవలు చేయడం ద్వారా కుటుంబంలో ఐక్యత, ఆరోగ్యం మరియు శాంతి చేకూరుతుంది. కాలనీ వాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలిపారు. యజ్ఞం అనంతరం భక్తులు గాయిత్రి ధరణ ధరించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి



**నల్గొండ ఆగస్టు 9 ప్రభాత సూర్య** బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గుమ్ముల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ లో క్రమ శిక్షణగా పనిచేస్తే వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పార్టీ పరంగా పదవులు వరిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని తెలిపారు. యువజన కాంగ్రెస్ లో పనిచేసే కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ బాబా, యువజన పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నల్లగొండ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కొప్పు నవీన్ ,పాదం అనిల్,సిద్ధార్థ, రంజిత్ , అజారుద్దీన్, సురేష్, జానకిరామ్, ముజ్జు, సయ్యద్ జానీ, మహమ్మద్ బిలాల్, దాసరి విజయ్, తదితరులు పాల్గొన్నారు

## భవన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో

శ్రావణ పౌర్ణమి ప్రత్యేక పూజ, హోమం కార్యక్రమాలు

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాఖీ పౌర్ణిమ సందర్భంగా శనివారం భవన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ భవనంలో శ్రీ భక్త మార్కండేయ ప్రత్యేక పూజ, గాయత్రి హోమం, గాయత్రి ధారణ, జంజనం ధారణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గాయత్రి హోమం వలన మనసు, శరీరం, ఆత్మ శుద్ధి చెంది, విద్యా విజయాలు, ఆరోగ్యం, మానసిక శాంతి కలుగుతాయని విశ్వాసం. గాయత్రి ధారణ ద్వారా భక్తి, క్రమశిక్షణ, ఆధ్యాత్మికత పెరుగుతుందని పండితులు పేర్కొన్నారు. అదే విధంగా జంజనం (యజ్ఞోపవీతం) హిందూ సంప్రదాయంలో పవిత్రమైన దారం. ఇది మూడు ముక్కలుగా నేసి, త్రిమూర్తులను, త్రిగుణాలను, త్రికాలాలను సూచిస్తుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి రోజున జంజనం ధారణ చేసి, గాయత్రి మంత్ర జపానికి ఆధ్యాత్మికంగా సిద్ధమవుతారన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్



ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్త మార్కండేయ స్వామి కృపతో సమాజంలో శాంతి, ఐక్యత నెలకొని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు, ఏర్వ సత్యనారాయణ, దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, ఉస్కెమూరి శ్రీనివాస్, సిద్ధిరాల రాజు, దాసపతి రాజు, చిరంజీవి, సామల రాజు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండశ్వరదేవాలయం లో యజ్ఞోపదారణ



**సంస్థాన్ నారాయణపూర ఆగష్టు 09( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండశ్వర స్వామి దేవాలయంలో రాఖి పౌర్ణమి, నూలు పుట్టినరోజు సందర్భంగా శనివారం యజ్ఞోపదారణ, హోమం నిర్వహించి సామూహిక జంజాలుదారాణం నిర్వహించారు. అనంతరం రాపోలు సత్తయ్య -పద్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణస్వామి- పవిత్ర దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు,ఆలయ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం కోశాధికారి ఏలే నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శులు మేకని శ్రీనివాస్, కర్నాటి నవీన్,కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, గంజి రాములు మేకల రామకృష్ణ, సురేపల్లి రాములు,సింగం భాస్కర్, పున్న విజయ్ కుమార్, చేనేత సహకార సంఘ%శీ% మాజీ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షుడు సురపల్లి జనార్ధన్, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంగిశెట్టి లక్ష్మీనారాయ, సింగం కృష్ణ, ఆలయ అర్చకులు చిట్యాల నరేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు

## ఈదుల వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేయాలి






-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్

**చౌటుప్పల్.ఆగస్టు 9. ప్రభాత సూర్య :** నేలపట్ల, వరకట్పల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈదుల వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ అన్నారు. శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ సిపిఎం పోరుబాట కార్యక్రమంలో పాల్గొని ఈదుల వాగును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేలపట్ల, వర్కట్పల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈదుల వాగు బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఆ గ్రామాల ప్రజలు అనేక ప్రమాదాల గురవుతూ ఇటీవల కురిసిన వర్షానికి వరదలో బైకులు, కార్లు కొట్టుకుపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు, రైతులు, విద్యార్థులు ఆవాగును దాటలేక అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నేలపట్ల సంగెం రోడ్డు మధ్యన నాణ్యతలేని బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల ఆ బ్రిడ్జి కురిసిన వర్షానికి కొట్టుకపోవడం జరిగిందన్నారు. బోనగిరి ఎమ్మెల్యే, మునుగోడు ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలన్నారు. వలిగొండ, చౌటుప్పల మండలాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ రోడ్డు సమస్యను జిల్లా కలెక్టర్, ఆర్డీవో లు పరిశీలించి తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ కోరారు. ఎమ్మెల్యేలు, అధికారులు స్పందించని పక్షంలో ఆ గ్రామాల ప్రజలను సమీకరించి చౌటుప్పల్ ఆర్.డి.ఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని ఎండి జాంగిర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గుకృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్,మండల కమిటీ సభ్యులు యనమల సంజీవ, డబ్బట్టి బక్కయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, సీనియర్ నాయకులు బుట్టి కృష్ణ, గుర్రం కృష్ణ, డివైఎఫ్ఐ బత్తుల వేణు, ఇట్టగోని మల్లేశం,దబ్బటి భాను, యనమల్ల నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

యండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 09( ప్రభాత సూర్య ):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులో వారి నివాసము నందు రాజగోపాల్ రెడ్డి దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్.

## అత్తాపూర్ సీఐ నాగేశ్వర్‌రావుకు రాఖీ కట్టిన మహిళా పోలీసులు




**గండిపేట్ : సూర్యా ప్రతినిధి** రాఖీ పౌర్ణమి సందర్భంగా అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు జరిగాయి. ఉదయం స్టేషన్‌లోని మహిళా కానిస్టేబుల్స్ తమ సోదరుల మాదిరిగా భావించి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావుకు రాఖీ కట్టారు. ఈసందర్భంగా మహిళా పోలీసులు తమ సీఐకీ రాఖి కట్టి ఆయన ధీర్ఘయుష్షును, ఆనందాన్ని కోరుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు ఈ కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళా పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసే ప్రతి ఒక్కరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలన్నారు. మహిళా పోలీసులు చూపిస్తున్న ఈ ప్రేమ, గౌరవం నాకు ఎంతో సంతోసాన్ని ఇచ్చిందన్నారు. మనందరం కలిసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిద్దామన్నారు.

# లచ్చయ్య కుటుంబానికి తుప్పరి శ్రీనివాస్ ఆర్థిక సహాయం



**మర్రిగూడ(ప్రభాత సూర్య):-**మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన ఇరుగంటి లచ్చయ్య, గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, శుక్రవారం చనిపోయారు. లచ్చయ్య కుటుంబ మొదటి నుండే నిరుపేద కుటుంబం చెందిన సబ్ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ తుప్పరి శ్రీనివాస్, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అంతిమ యాత్ర ఖర్చులకు గాను అయిదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. భవిష్యత్తులో ఏ అవసరాలు ఉన్నా, తన దృష్టికి తీసుకురావాలని, తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన చేసిన సహాయానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుదలతో ఉన్నత చదువులు చదివి పోలీస్ గా ఎదిగిన, శ్రీనివాస్ పుట్టిన ఊరును మరిచిపోలేదు. బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట సతీమణి పావని, తండ్రి ముత్యాలు, బాబాయ్ తుప్పరి వెంకటేష్, నర్సింహ ఉన్నారు.

## అక్క తమ్ముళ్ల అనుబంధం రాఖీ పౌర్ణమి



**నల్గొండ ఆగస్టు 9 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్ర లోని ఎల్లారెడ్డిగూడెంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మంచాల కెన్సీ తమ్ముళ్లకు రాఖీ కట్టి ఆశీర్వదించారు నిండు నూరేళ్లు సుఖ,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తోటకూర యాదమ్మ, తోటకూర శివ మంచాల సబిత, మహేశ్వరం భరత్, జీవిత, హిమాన్షు, జశ్రీత్ తదితరులు పాల్గొన్నారు

## మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోమటిరెడ్డి లక్ష్మి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన అభిమానులు కార్యకర్తలు



**ప్రభాత సూర్య ప్రతినిధి (మర్రిగూడ) :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి గారి జన్మదిన వేడుకలు మర్రిగూడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేతరి యాదయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్రావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ మర్రిగూడ మండల వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పొనుగుటి శేఖర్, సలివొజు బిక్షమాచారి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా మర్రిగూడ %జఎజ% లో డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి చికిత్స పొందుతున్నారు రోగులను పరామర్శించి వారికి బ్రెడ్లు అరటి పండ్లు అందించడం జరిగింది

# కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గురుకుల విద్యార్థినులు





**కోమటిరెడ్డి లక్ష్మి జన్మదినం సందర్భంగా గురుకుల పాఠశాలలకు 40 వేల వ్యయంతో సీలింగ్ ఫ్యాన్ ట్యూబ్ లైట్లు చార్జింగ్ లైట్లు అందజేసిన యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి**

**మునుగోడు, ఆగష్టు 09( ప్రభాత సూర్య):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదినం, ,యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాల తోపాటు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి సోదరి ప్రశాంతి జన్మదినం సందర్భంగా, ఈ రోజు మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం,బోడంగిపర్తిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర విద్యాలయాలకు, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తమ స్వంత నిధులతో రూ.40,000 వ్యయంతో 20 సీలింగ్ ఫ్యాన్లు, 20 ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, అలాగే విద్యుత్ అంతరాయం జరిగినా హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండటానికి 20 ఛార్జింగ్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో విద్యార్థినులు పలువురు నాయకులకు రాఖీ కట్టి రక్షాబంధన్ విద్యార్థులు కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బానబోయిన రాము యాదవ్, మునుగోడు మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. అన్వర్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మునుగోడు మండల యూత్ అధ్యక్షుడు బెల్లి పూర్ణచందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు,సాగర్, గ్రిగోరీ, తీర్పారి ఆంజనేయులు, తిగుల్ల స్వామి, రసమల్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, కట్కూరి మహేష్,లవ్ కుమార్, ఈద పవన్, దుబ్బా ప్రభాకర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం లేని బీజేపీ

**-గాజాలో మారణహోమానికి మతం రంగు పులిమే చర్యలు**
**-శాంతి ర్యాలీపై బీజేపీ నేత సుధాకర్రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం**
**-ప్రజలను తప్పుదోవ పట్టించేలా చౌకబారు రాజకీయాలు**
**-భారత విదేశాంగ విధానానికి భిన్నంగా మోడీ వైఖరి**
**-విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు సున్నా, పువ్వాళ్ల, దండి, పగడాల, గోకినేపల్లి,**




**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హెరీమాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కోరుతూ ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి అపూర్వ జనాదరణ రావటాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అఖిలపక్షాల నేతలు సీపీఐ(ఎం) సీపీఐ సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శులు సున్నా నాగేశ్వరరావు దండి సురేష్ గోకినేపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. మానవత్వాన్ని మరిచి బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి శాంతి ర్యాలీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత దారుణమైన మారణ హెూమాన్ని గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే 80 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినా మానవత్వం లేకుండా బీజేపీ వ్యాఖ్యలు చేస్తుండటాన్ని ఖండించారు. ఖమ్మంలోని సీపీఐ(ఎం) జిల్లా కాద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు మాట్లాడారు. బీజేపీకి మనస్సు...మానవత్వం లేదు బీజేపీర్ మనస్సు మానవత్వం లేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తే బీజేపీ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి ఓట్ల కోసం ప్రచారమంటూ చౌకబారు వ్యాఖ్యలు చేయటం అర్థరహితమని ఖండించారు. దేశం రాష్ట్రం జిల్లాలో ఉన్న సమస్యల్లో వేటిపై బీజేపీ పోరాటాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయటంలో కమ్యూనిస్టులను మించిన పార్టీలు ఏవైనా ఉన్నాయా అన్నారు. ఇజ్రాయిల్ మారణహెూమంలో భాగంగా గాజా ప్రజలపై బాంబులు వేయటమే కాకుండా ఆకలితో మాడుస్తున్నారని సహాయక చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భిన్నంగా వ్యవహరించటం అత్యంత దారుణమన్నారు. పాలస్తీనాకు 149 దేశాలు మద్దతిస్తే మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ తో అంటకాగుతోందన్నారు. యుద్ధానికి కావాల్సిన పరికరాలు మనదేశం నుంచి సరఫరా చేస్తుండటం దుర్మార్గమన్నారు. బీజేపీకి మతం తప్ప ఏ సమస్య పట్టదన్నారు. తానే భారత్- పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే మోడీ ఎందుకు ఖండించటం లేదన్నారు. భారత ఆర్థికవ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించినా ఖండించటం లేదన్నారు. దిగుమతులపై అమెరికా 50 శాతం పన్నులు పెంచినా బీజేపీకి పట్టడం లేదని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని బీజేపీ నేతలు గ్రహించాలన్నారు. బీజేపీది గాడ్సే మనస్థత్వం...బీజేపీది గాడ్సే మనస్థత్వం అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ప్రాణనష్టం జరిగినప్పుడు స్పందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం బీజేపీ నేతలకే చెల్లిందన్నారు. బీజేపీ వెలివేసిన పార్టీ... ఆదో పాసిస్ట్ పార్టీ అని సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. హిట్లర్ పంథాను అనుసరించే పార్టీ అన్నారు. ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీగా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని పార్టీ బీజేపీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు. బీజేపీకి ఏనాడూ ప్రజా సమస్యలపై పోరాడిన నేపథ్యం లేదన్నారు. విధ్వంసాలు చేసి ప్రాణాలు తీయటాన్ని ఖండిస్తూ ప్రదర్శన చేస్తే సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయటం బీజేపీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. కమ్యూనిస్టులు ఏ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారో చెప్పాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఇజ్రాయిల్ యుద్ధకాండకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి శాంతి ర్యాలీలు నిర్వహిస్తుంటే కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు వై. విక్రమ్ అవుల అశోక్ శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో పౌర్ణమి కార్యక్రమాలు




**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు మధ్యాహ్నం శనివారం సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ వొలం యాదగిరి తెలిపారు.

## అన్నకు రాఖీ కట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పులివెందుల నుంచి వచ్చిన చెల్లెలు



**గండిపేట్ :** సూర్య ప్రతినిధి రక్షాబంధన్ అనగానే అన్నచెల్లెల అనుబంధం గుర్తుకు వస్తుంది. రాఖీ పండుగ రాగానే అన్న ఎక్కడ ఉన్నా రాఖీ కట్టాలని చెల్లెలకి అక్కలకి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పులివెందుల నుంచి హైదరాబాద్కు అన్న శ్రీకాంత్ కోసం వచ్చి రాఖీ కట్టిన చెల్లి వర్షితరెడ్డి. రాఖీకి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోని ఆనందంతో చెల్లి రాఖీ కట్టగానే సంతోషంగా ఉండిపోయిన కుటుంబ సభ్యులు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు సుదూర ప్రాంతాల నుండి మహిళలు పిల్లలు తరలివచ్చి వారి తో బుట్టువులకు ప్రేమతో రాఖీలు కట్టారు. స్వీట్స్ తో వారి ప్రేమను చాటుకున్నారు. వారి సోదరులు ప్రేమతో అందించిన బహుమానాలను స్వీకరించారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య బంధం యధావిధిగా కొనసాగుతూ ఉండటం గొప్ప విషయం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో ఆశిక్ రిషిక్ లకు ఫౌజియా సాజియా లు రక్షాబంధన్ పురస్కరించుకొని రాఖీలు కట్టారు.

# రొయ్యల సాగుకు అమెరికా షాక్

**ఏలూరు :** అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది.2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది.2023-24లో భారతదేశం అమెరికాకు వి2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280- ?300కి చేరింది. అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.ఇది కేవలం తీర ప్రాంతాలకే పరిమితం కాదు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఉప్పునీటి ఆక్వాకల్చర్ను ప్రోత్సహిస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని రైతులు తమ లవణీయత గల భూములను సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఎగుమతులు నిలిచిపోతే, కొత్తగా ఈ రంగంలోకి వచ్చిన ఈ రైతులు అమెరికా సుంకాలు తగ్గించడం కోసం ప్రభుత్వం చర్చలు జరపడం ఒక మార్గం. ఒకవేళ అధిక సుంకాలు కొనసాగితే, భారత్ ఈ సంక్షోభాన్ని ఒక హెచ్చరికగా తీసుకోవాలి.రొయ్యల ఎగుమతి మార్కెట్లను విస్తరించుకోవాలి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలి, దేశీయంగా రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించాలి.అమెరికాను మించి తూర్పు ఆసియా, యూరోపియన్ యూనియన్, యూకే, పశ్చిమ ఆసియా లాంటి మార్కెట్లపై దృష్టి పెట్టాలి. ఇటీవల భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలోని సుంకాల ప్రయోజనాలను ఉపయోగించుకుని యూకేకు రొయ్యల ఎగుమతులను పెంచుకునే అవకాశం ఉంది.రొయ్యలకు బ్రాండింగ్ కల్పించి, విదేశీ మార్కెట్లలో అభివృద్ధి చేయడంలో మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ కీలక పాత్ర పోషించవచ్చు. చిన్న రైతులకు రుణ సౌకర్యాలు, బీమా సౌకర్యాలు మెరుగుపరచాలి.దేశంలో రొయ్యల వినియోగాన్ని పెంచడం కూడా అంతే అవసరం. రొయ్యల పోషక విలువలను ప్రచారం చేయడం ద్వారా భారతీయ మాంసాహార ప్రియులకు చేరువ చేయవచ్చు.

# ప్రమాదంలో సింగూరు రిజర్వాయర్



**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు తాగునీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతినడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరించింది. మరమ్మతులు చేయకపోతే డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని, దిగువన ఉన్న బ్యారేజీలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పిట్టగోడకు చీలిక ఏర్పడిందని.. ఒకవైపు గోడ వంగిందని ప్యానెల్ వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ఆ వివరాలు.. రాజధాని హైదరాబాద్ నగరానికి తాగు నీరు.. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగు, సాగు నీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. ఆనకట్టకు వెంటనే మరమ్మతులు చేయకపోతే ఏ క్షణమైనా డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరికలు జారీ చేసింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతిన్నదని.. దీనికి వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్యానెల్ సూచించింది. పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.1976లో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరులో సింగూరు రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభించారు. దీని సామర్థ్యం 29.91 టీఎంసీలు. 1989లో ఈ ఆనకట్ట నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్ తాగునీటి కోసం దీని నుంచి 6.96 టీఎంసీలు కేటాయించారు. అలానే డ్యాం పరిసర ప్రాంతాల్లో సాగునీటి అవసరాలు తీర్చడానికి, మంజీరా నదిలో పూడికను తగ్గించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు.డ్యామ్ రిహాబిలిటేషన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డీఆర్‌ఐపీ) కింద సింగూరు ప్రాజెక్టు ఉంది. ఇదిలా ఉంటే చైర్మన్ అశోక్‌కుమార్ గంజు సారథ్యంలో ఆనకట్ట భద్రత సమీక్షా కమిటీ జూన్ 23న డ్యామ్‌ను పరిశీలించింది. ప్రాజెక్టు పరిస్థితిని వివరిస్తూ, వెంటనే చేపట్టాల్సిన మరమ్మతు పనులను తెలియజేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.వాస్తవానికి సింగూరు రిజర్వాయర్ డిజైన్ ప్రకారం దీనిలో 517.8 మీటర్ల వరకు నీటిని నిల్వ చేయాలి. కానీ మిషన్ భగీరథ అవసరాల కోసం 520.50 మీటర్ల వరకు నీరు నిల్వ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు 2017 అక్టోబరు 30న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అప్పటి నుంచి కూడా సింగూరు రిజర్వాయర్‌లో అనుమతించిన 520 మీటర్లకు మించి.. 522 మీటర్ల కన్నా ఎక్కువగానే నీటిని నిల్వ చేస్తున్నారని కమిటీ గుర్తించింది. దీనివల్లే జలాశయం దెబ్బతిన్నదని తేల్చింది. కట్ట దెబ్బతినడమే కాకుండా మరమ్మతులకు అవకాశం లేకుండా పోయిందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వెల్లడించింది.దెబ్బతిన్న రాతి కట్టడాన్ని వెంటనే సరిచేయకపోతే ఆనకట్టుకు ఏ క్షణంలోనైనా గండి పడే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. ఒకవేళ అలా జరిగితే, దిగువన ఉన్న మంజీరా బ్యారేజీ, నిజాంసాగర్‌తోపాటు చెక్‌డ్యామ్‌లు కూడా దెబ్బ తింటాయని పేర్కొంది. ఆనకట్టకు రక్షణగా ఉన్న పిట్టగోడకు నిలువునా చీలిక వచ్చిందని, ఒకవైపు గోడ వంగి ఉందని వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని అభిప్రాయపడింది.ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి.. వర్షాకాలం అయిపోగానే మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించింది. కట్ట మరమ్మతులకు అవసరమైన నిధులు డ్రిప్ నుంచి రాకపోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని తెలిపింది.ఖ

# కవిత దారెటు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ లీక్ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. కేసీఆర్ చుట్టు దెయ్యాలు ఉన్నాయంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు? హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. లీఖను లీక్ చేసిన వారి పేర్లను బయటిపెట్టాలని? పార్టీని ప్రక్షాళన చేయాలంటూ కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో పార్టీకి దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి సంస్థ పేరుతో యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతున్నారువరంగల్ సభ తర్వాత కవిత? పార్టీ అధినేత కేసీఆర్ కు రహస్య లేఖ రాశారు. అయితే ఈ లేఖ బయటికొచ్చింది. ఈ విషయాన్ని కవిత తీవ్రంగా పరిగణించారు. పార్టీలోని కొంత మంది కోవర్టులు?లేఖను బయటపెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దేవుడని.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. అప్పట్నుంచి ఆమె పార్టీ కార్యాలయానికి కాదు.. వ్యవహారాలకు కూడా దూరంగా ఉంటున్నారు.లేఖ లీక్ తర్వాత? పార్టీపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. అప్పటి నుంచి ఆ దెయ్యాలు ఎవరు అంటూ కవితను అడుగుతుండగా?. సమయం వచ్చినప్పుడు బయటపెడతానంటూ ఆమె దాటవేస్తూ వచ్చారు. కట్ చేస్తే?.ఆమె పూర్తిగా పార్టీకి దూరంగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నారు. జిల్లాల వారీగా పర్యటిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు ఎక్కడ కూడా పాల్గొనటం లేదు. కేవలం జాగృతి కార్యకర్తలు, అనుచరులు మాత్రమే ముందు వరుసలో ఉంటున్నా?.కవిత గత కొంతకాలంగా బీసీల అజెండాతోనే ముందుకెళ్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా జాగృతి కమిటీలను కూడా బలపేతం చేస్తున్నారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ను కూడా స్వాగతించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు కూడా తన దారికే వస్తారంటూ కామెంట్స్ చేశారు. తాజాగా ఇందిరాపార్క్ వద్ద దీక్షను కూడా చేపట్టారు. బీసీల రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు.ఇక ఇటీవలే పార్టీకి చెందిన సీనియర్ నేత జగదీశ్ రెడ్డిపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. లిల్లీపుట్ అంటూ ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేసిన వ్యక్తి అంటూ మాట్లాడారు. కేసీఆర్ లేకుంటే జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉండే వారిని ప్రశ్నించారు.అంతేకాకుండా రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో యువ నాయకుడిని ఉద్దేశిస్తూ కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కూడా సీరియస్ గానే ఉంది. సీనియర్ నేత అయిన జగదీశ్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తంగా బీఆర్ఎస్ కు దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి జెండాతోనే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో ఆఫీస్ ప్రారంభించిన కవిత? రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేస్తారని తెలుస్తోంది. అయితే ఆమె కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారన్న విశ్లేషణలు, అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కవిత మాత్రమే? తాను బీఆర్ఎస్ కు నష్టం చేకూర్చే ప్రయత్నాలు చేయనంటూ కూడా చెబుతూ వస్తున్నారు.లేఖ లీక్ నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను బీఆర్ఎస్ అధినాయకత్వం అన్నింటిని సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కవితపై చర్యలు తీసుకునే విషయాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజంగానే అలా జరిగితే కవిత.. నెక్స్ట్ ఏం చేస్తారనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది..! ఇలా కాకుండా? కవిత యూటర్న్ తీసుకొని కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తారా అన్న చర్చ కూడా ఓవైపు నుంచి వినిపిస్తోంది..!

# కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్‌అండ్‌టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్‌లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్‌అండ్‌టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్‌అండ్‌టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్‌లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది. కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయుల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు (బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమా ణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్డ్‌గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్‌లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ-పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్‌ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయప డింది. ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్‌గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్‌కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్‌లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్‌ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

## మహేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

**మహేశ్వరంలో ప్రభుత్వ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**డాక్టర్ వైద్యం చేసి వేయవలిన కుట్లు,గాజు పెంకును లోపలే పెట్టి కుట్లు వేసిన వాచ్ మెన్**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : బాధితుల డిమాండ్**



**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేంద్రలోని ప్రభుత్వం ఆసుపత్రిలో గత నెల 27వ. తేదీ నా నందిగామ గిరి వర్మ అనే బాలుడు సాయంత్రం సమయంలో బయట ఆడుకుంటుండగా గాజు పెంకు కాళికి గుచ్చుకోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లారు.డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యంగా అక్కడే డ్యూటీ లో ఉన్న గేట్ వాచ్మెన్ తో కుట్లు వేయించడం వల్ల గాజు పెంకు కాలులోనే ఉండగానే కుట్లు వేయడం దారుణం.గాయం అయిన కాలు వాపు రావడంతో భయంతో ఒక రెండు రోజులు గడిచిన అనంతరం మరల హాస్పిటల్ కు వెళ్ళగా మాత్రలు రాసి పంపించారు. ఆల మూడు సార్లు వచ్చిన అదే పద్ధతిలో వచ్చిన బాలుడిని పంపించారు.కాలు వాపు మరింత రావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో స్కానింగ్ తియగా గాజు పెంకు ఉందిని డాక్టర్ చెప్పగా శుక్రవారం సాయంత్రం అతనికి సర్జరీ చేసి గాజు పెంకు బయటకు తీసారూ.పేద ప్రజలు ప్రవైట్ ఆసుపత్రి వెళ్లలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డాక్టర్లు ఇలా నిర్లక్ష్యం చేస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలి అన్ని బాధితులు ప్రశ్నించారు. అలాగే బాలుడిని ట్రీట్మెంట్ చేసిన డాక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలిని బాధితులు డిమాండ్ చేశారు.

## హిమాయత్ సాగర్ నీరు విడుదల

## రాజేంద్రనగర్ సర్వీస్ రోడ్డు మూసివేత

రంగారెడ్డి : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ నిండుకుండను తలపిస్తుంది. హిమాయత్ సాగర్ నీటిమట్టం పెరగడంతో వెంటనే అప్రమత్తమైన జలమండలి అధికారులు నిన్న 4 గేట్స్ 1 ఫిట్ ఎత్తి వరద నీరును దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. దీంతో వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళ్తుండడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు రాజేంద్రనగర్ సర్వీస్ రోడ్డులో రాకపోకలు నిలిపివేశారు.ప్రధానంగా సర్వీస్ రోడ్డులో రాజేంద్రనగర్ నుండి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుండి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ కిస్మత్పూర్ బుద్వేల్ నుండి వెళ్లాలని సూచించారు.వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావద్దని పోలీసులు సూచిస్తున్నారు...

## సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్

దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు శాఖల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నగరంలోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్‌ఇంజిన్ నిర్వహించిన షీల్డ్ ఎన్‌ఎక్స్ జీ 2025 ? సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింద ..నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నాం. స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాం’అని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. పట్టణ?గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు.

## బండ్లగూడాలో వ్యభిచార ముఠా అరెస్ట్

**రంగారెరడ్డి :** బండ్లగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వ్యభిచార ముఠాను పోలీసులు బస్టు చేశారు. హాజీరా బేగం (41), షహ్నాజ్ ఫాతిమా (32), ఆటో డ్రైవర్ మొహమ్మద్ సమీర్ (23). ఇంకా రుపా అనే బంగ్లాదేశ్ మహిళను అదుపులోకి తీసుకున్నారు. సర్వార్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారు. బంగ్లాదేశ్కు చెందిన యువతిని పొరుగు మహిళ రుపా మాయమాటలకు లోనుచేసి అక్రమంగా ఇండియాకు తీసుకువచ్చి, హైదరాబాదులో వ్యభిచారానికి బలవంతం చేశారు. గత ఆరు నెలలుగా హోటళ్లకు తీసుకువెళ్లి పలువురు వ్యక్తులతో శారీరక దాడి జరిపించారు. ఒక హోటల్ దగ్గర పోలీస్ స్టేషన్ బోర్డు చూసిన బాధితురాలు, సమీర్ దృష్టికి చిక్కకుండా పరుగెత్తి పోలీసుల సహాయం కోరింది. వెంటనే పోలీసులు ముఠా సభ్యులను అరెస్ట్ చేసి, ముగ్గురు బాధితులను రక్షించారు. మిగిలిన ఇద్దరు నిందితుల కోసం వెతుకుతున్నారు.

## బోలెరో వ్యాన్ ఢీకొన్న కారు..

## ప్రయాణికులు క్షేమం

**రంగారెడ్డి :** డిఎంఆర్ఎల్ చౌరస్తా ఫిసల్ బండలో. రోడ్డు పక్క బోలోరో వాహనం టైర్ మారుస్తుండగా వేగంగా వచ్చిన శాంట్రో కారు ఢీకొట్టింది. ఈ ఘటన లో శాంత్రో కారు స్వల్ప గాయాలయ్యాయి. ఫిసల్ బండాలోని ఎస్బీఐ బ్యాంక్ సమీపంలో టైర్ మార్చేందుకు రోడ్డు పక్కన ఆగి ఉన్న బొలెరో పికప్ వాహనంతో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న వాహనాన్ని శాంట్రో కారు ఢీకొట్టడంతో శాంట్రో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. కాంచన్బాగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చంద్రాయణగుట్ట ట్రాఫిక్ అధికారులకు సమాచారం అందించారు. ట్రాఫిక్ టోయింగ్ వ్యాన్ సహాయంతో, దెబ్బతిన్న వాహనాన్ని రోడ్డు నుండి తొలగించి ట్రాఫిక్ను పునరుద్ధరించారు.

## ఖైరతాబాద్ గణనాధుడికి విశ్వశఆంతి

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో ఏటా అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలకు కేంద్ర బిందువైన ఖైరతాబాద్ గణపతి మరోసారి భక్తులను దీవించడానికి సిద్ధమవుతున్నాడు. ఈఏడాది ఇక్కడ 71వ సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని 69 అడుగుల భారీ విగ్రహం దర్శనం ఇవ్వనున్నారు.ఈ ఏడాది విగ్రహానికి ‘విశ్వశాంతి’ అని పేరు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహం తయారీ పనులు జూన్ 6న సర్వ ఏకాదశి సందర్భంగా మొదలయ్యాయి. ఆగస్టు 25 నాటికి పనులు పూర్తవుతాయని కమిటీ అంచనా వేస్తోంది. ఇప్పటివరకు 50%కి పైగా పనులు పూర్తయ్యాయని హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ తెలిపారు.ఈసారి ఖైరతాబాద్ గణపతి విగ్రహం పూర్తిగా మట్టితో తయారవుతోంది. గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (ఖూఖ)ను పూర్తిగా పక్కన పెట్టారు. గుజరాత్ నుంచి తెప్పించిన మట్టి, జనపనార పొడి, గడ్డి, ఇసుక వంటి పర్యావరణహిత ముడిసరుకులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. అలాగే, విగ్రహానికి రంగులద్దడానికి నీటిలో కరిగిపోయే ప్రత్యేక పెయింట్‌ను వాడుతున్నారు. దీనివల్ల నిమజ్జనం సమయంలో ఎలాంటి పర్యావరణ సమస్యలు తలెత్తవు.విగ్రహం తయారీ కోసం దాదాపు 200 మంది కళాకారుల బృందం నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో చెన్నై నుంచి వచ్చిన 40 మంది శిల్పులు, ఒడిశా నుంచి వచ్చిన మట్టి కళాకారులు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వెల్డింగ్ బృందం, ఆదిలాబాద్‌కు చెందిన కళాకారులు ఉన్నారు. ఒడిశాకు చెందిన మట్టి కళాకారుడు జోగారావు మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా ఖైరతాబాద్ గణపతి విగ్రహం తయారీలో తాను భాగస్వామిగా ఉన్నానని చెప్పారు.1954లో అప్పటి కార్పొరేటర్ దివంగత శంకరయ్య చేత మొదలైన ఈ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులను ఆకర్షిస్తాయి. ఈసారి కూడా శాంతి, సామరస్యం, భక్తిని పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించడానికి కమిటీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.




# 50' క్రాస్ చేసిన మహేశ్.. భార్య క్యూట్ విషెస్

తెలుగు హీరో మహేశ్ బాబు.. 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ సెలబ్రిటీలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు మహేశ్ భార్య నమ్రత కూడా క్యూట్ అండ్ లవ్లీ విషెస్ చెప్పింది. తనకు బలం, సర్వస్వం నువ్వే అని చెబుతూ ఫ్యామిలీ ఫొటోని పంచుకుంది. ఈ పోస్ట్‌కి మహేశ్ ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. దాదాపు 25 ఏళ్లుగా సినిమాలు చేస్తున్న మహేశ్ బాబు.. తన నటనతో పాటు వ్యక్తిగతంగానూ ఎంతోమంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఈ క్రమంలో చాలామంది పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. అలానే థియేటర్లలో రీ రిలీజ్ అయిన 'అతడు' చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మిగతా వాళ్లు విషెస్ చెప్పడం సంగతి చెప్పడం కంటే మహేశ్‌కి భార్య నమ్రత తన విషెస్ చెప్పడం ప్రత్యేకంగా నిలిచింది. 'నా జీవితాన్ని ఓ అందమైన కలలా మార్చిన మనిషికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా లవ్, నా బలం, నా సర్వస్వం. ఎప్పటికీ నిన్నే ప్రేమిస్తుంటా మహేశ్' అని నమ్రత తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరోవైపు మహేశ్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి మూవీ నుంచి చిన్న అప్‌డేట్ కూడా వచ్చింది. నవంబర్‌లోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ ఇస్తామని, అప్పటివరకు వెయిటింగ్ తప్పదు అని ఓ పోస్టర్ రిలీజ్ చేశారు

# సెట్‌లో కోచ్ సూచనలతోనే.. సన్నిహిత సన్నివేశాల షూట్‌పై తమన్నా కామెంట్స్ వైరల్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఉత్తరాది భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా బాటియా. రెండు దశాబ్ధాల కెరీర్‌లో తను ఏ సినిమాకు సైన్ చేసినా నో కిస్ నిబంధన ఉండటం చాలా మందికి తెలియని విషయం తెలిసిందే. సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఏ సినిమాలో కోసం లిప్ లాక్ సీన్లలో నటించలేదు. లస్ట్ స్టోరీస్ సినిమాతో ఆ రూల్‌ను పక్కన పెట్టేసింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ బోల్డ్ సన్నివేశాల్లో కనిపిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. అయితే సన్నిహిత సన్నివేశాల్లో నటించే విషయంపై తొలిసారి తన స్పందనను తెలియజేసింది మిల్కీ బ్యూటీ. ఓ నటిగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లో తప్పనిసరి అయిన బోల్డ్ సీన్లు, సన్నిహిత సన్నివేశాల్లో నటించే అంశంలో తనకు తాను పరిమితులు విధించుకున్నట్టు చెప్పింది తమన్నా. బోల్డ్ సన్నివేశాలు పూర్తిగా ఫేక్. ప్రతీ సన్నిహిత సన్నివేశాన్ని సెట్‌లో కోచ్ పర్యవేక్షణలో చిత్రీకరణ చేస్తారు. అలాంటి సీన్లలో నటించేటప్పుడు మేల్ కోస్టార్లకు కొన్ని ప్రాంతాల్లో టచ్ చేయొద్దని కోచ్ ప్రత్యేక సూచనలు ఇస్తారని చెప్పుకొచ్చింది. అంతేకాదు అలాంటి సన్నివేశాలు సెట్‌లో అందరూ ఉండగానే సరైన సూచనలతో చాలా జాగ్రత్తగా షూట్ చేస్తారు. ప్రతీ కదలికను డ్యాన్స్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసినట్టుగా షూట్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తమన్నా చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది ఓదెల 2 సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన ఈ భామ ప్రస్తుతం 4 హిందీ సినిమాలను లైన్‌లో పెట్టింది.




# సినిమాల్లోకి వడ్డే నవీన్ రీ ఎంట్రీ.. 'త్రిమూర్తులు' ఫస్ట్ లుక్ విడుదల

ప్రముఖ తెలుగు నటుడు వడ్డే నవీన్ చాలా రోజుల తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'టాన్స్‌ఫర్ త్రిమూర్తులు' ఈ సినిమాకు కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తుండగా వడ్డే క్రియేషన్స్ బ్యానర్‌పై వడ్డే నవీనే ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వడ్డే నవీన్‌తో పాటు వరలక్ష్మి శరత్ కుమార్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నేడు రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ చిత్రంలో వడ్డే నవీన్ కానిస్టేబుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం.

# 10 క్లాస్ ఫెయిల్ .. కట్ చేస్తే ఇండస్ట్రీలో తోప్.. రూ.200కోట్లకు మహారాణి ఈ భామ



చాలా మంది ముద్దుగుమ్మలు చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయ్యారు. అలాగే కొంతమంది ముద్దగుమ్మలు పెద్దగా చదువుకోకపోయినా సెలబ్రేటీలుగా మారి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలంటి వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ ముద్దుగుమ్మ 10%ష్ట్ర% క్లాస్ కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు, వెంకటేష్, బాలకృష్ణ లాంటి లెజెండ్ యాక్టర్స్ సరసన నటించి మెప్పించింది ఆమె. కానీ ఆమె టాలీవుడ్ భామ కాదు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న ఆ అమ్మడు.. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు కత్రినా కైఫ్. ఈ భామ తెలుగులో వెంకటేష్ తో మల్లీశ్వరి సినిమా చేసింది. అలాగే బాలయ్యబాబుతో అల్లరి పిడుగు సినిమా చేసింది. బాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా దూసుకుపోతుంది ఈ అమ్మడు. కత్రినా కైఫ్ పదవతరగతి కూడా పాస్ కాలేదు.. కానీ ఈ బ్యూటీ ఒకొక్క సినిమాకు రూ.25 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. బాలీవుడ్ లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. అలాగే ఈ అమ్మడి ఆస్తి దాదాపు రూ. 200కోట్లకు పైనే.. ఈ చిన్నది బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ ను పెళ్లాడింది. పెళ్లి తర్వాత ఈ చిన్నది సినిమాల స్పీడ్ తగ్గించింది. కత్రినా కైఫ్ ప్రస్తుతం ఎలాంటి చిత్రాల్లోనూ నటించడం లేదు. చివరిసారిగా ఆమె విజయ్ సేతుపతి సరసన 'మెర్రీ క్రిస్మస్' చిత్రంలో కనిపించింది. గతేడాది ఈ మూవీ రిలీజైంది. ప్రస్తుతం కత్రినా సినిమాల స్పీడ్ తగ్గించింది. అడపాదడపా సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.